


2లో

## నూతన సాంకేతికతను అందిపుచ్చుకోండి - ఎంపీ మాగుంట


# RK అగ్ని న్యూస్

The Power Of Truth

9441533080 - 8309890844

నవంబర్ : 10 శుక్రవారం సంపుటి : 27 సంచిక : 249


### మార్కాపురం వైకాపా లో

# రాజుకుంటున్న అసమ్మతి

- జంకె ఇంట వెన్నా, పెద్దిరెడ్డి సమావేశం
- హాట్ టాపిక్ గా మారిన ఆ ముగ్గురి కలయిక



అగ్ని న్యూస్, మార్కాపురం: మార్కాపురం: మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో అసమ్మతి జ్వాలలు ఇప్పుడిప్పుడే రాజుకుంటున్నాయా? ఇటీవల పార్టీ రీజనల్ కో-ఆర్డినేటర్ విజయసాయిరెడ్డి, మార్కాపురం పట్టణంలో నిర్వహించిన సామాజిక సాధికార సభలో చేసిన ప్రకటన అసమ్మతి జ్వాలలకు ఊతమిచ్చిందా? 2లో

### ఒక్క అవకాశం ఇవ్వండి...

# రుణం తీర్చుకుంటా

- మాజీ ఎమ్మెల్యే కందుల



అగ్ని న్యూస్,మార్కాపురం:వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తనకు ఒక అవకాశం ఇచ్చి గెలిపిస్తే, మీ రుణం తీర్చుకుంటానని మార్కాపురం మాజీ ఎమ్మెల్యే, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి కందుల నారాయణరెడ్డి అన్నారు. గురువారం ఆయన పట్టణంలోని 31 వ వార్డులో బాబుకు ష్యూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలతో మాట్లాడుతూ గత నాలుగున్నర సంవత్సరాలుగా 2లో

## సుభిక్షమైన పాలన కావాలంటే... మళ్ళీ జగనన్నే రావాలి



- ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి


అగ్ని న్యూస్, తర్లుపాడు: రాష్ట్రంలో సుభిక్షమైన పరిపాలన కావాలంటే మరోసారి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి అన్నారు. మండల కేంద్రము తర్లుపాడులో సర్పంచ్ పల్లెపోగు వరాలు అధ్యక్షతన జరిగిన ఆంధ్రప్రదేశ్ కి మళ్ళీ జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి కి ముందుగా ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి , సర్పంచ్ పల్లెపోగు వరాలు పూలమాలతో, శాలువాతో సత్కరించి సాధర స్వాగతం 2లో

## మన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

- ఎమ్మెల్యే అన్నా రాంబాబు




అగ్ని న్యూస్, గిద్దలూరు : రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, దేశానికే ఆదర్శంగా నిలిచాయని, ఈ ఘనత ముఖ్యమంత్రి జగన్‌కు దక్కుతుంది అని గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం మా నమ్మకం నువ్వే 2లో



## నూతన సాంకేతికతను అందిపుచ్చుకోండి - ఎంపీ మాగుంట

అగ్ని న్యూస్, ఒంగోలు: విద్యార్థులు నూతన సాంకేతికతను అందిపుచ్చుకోవటం ద్వారా భవిష్యత్తులో ఉన్నత శిఖరాల అధిరోహించాలని ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి అన్నారు గురువారం ఆయన ఒంగోలులో గవర్నమెంట్ డి ఏ పాలిటెక్నిక్ కాలేజీ లో ఎం పి నిధులతో ఏర్పాటు చేసిన క్యాడ్ ల్యాబ్ ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని అందుకు కృత నిశ్చయంతో కృషి చేయాలని కోరారు. ల్యాబ్ లోని పరికరాలను పరిశీలించారు.ఎంపీ వెంట ప్రిన్సిపాల్ శివ ప్రసాద్, కార్పొరేటర్ ఈదర సురేష్ బాబు, ఇనబత్తిన ఘన శ్యామ్, తాతా ప్రసాద్, బెల్లం సత్యం, పసుపులేటి శ్రీను కాలేజీ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మార్కాపురం వైకాపా లో రాజుకుంటున్న అసమ్మతి

అవుననే అంటున్నాయి వైకాపా వర్గాలు...వచ్చే ఎన్నికల్లో మరోసారి కెపి నాగార్జున రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని విజయసాయిరెడ్డి ప్రకటించడంతో వివాదం ప్రారంభమైంది. మార్కాపురం సీటు ఆశిస్తున్న జంకె వెంకటరెడ్డి, పెద్దిరెడ్డి సూర్యప్రకాష్ రెడ్డి, వెన్నా హనుమారెడ్డి లు గురువారం సమావేశం అయ్యారు.పట్టణంలోని జవహర్ నగర్ కాలనీలో గల మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత వైసిపి జిల్లా అధ్యక్షులు జంకె వెంకటరెడ్డి నివాసంలో సమావేశమైన అసమ్మతి నాయకులు భవిష్యత్తు కార్యాచరణ పై చర్చిస్తున్నట్లు సమాచారం.ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్యేకు మద్దతు ఇచ్చే ప్రసక్తే లేదని, అసమ్మతి నాయకులందరూ కూడా కలిసికట్టుగా నిలబడి అధిష్టానంతో తేల్చుకునేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. మరి ఈ అసమ్మతి కుంపటి ఎంత వరకు వెలుతుందో వేచి చూడాల్సిందే.

## ఒక్క అవకాశం ఇవ్వండి... రుణం తీర్చుకుంటా

రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతుందని, ప్రజల ఆస్తులకు భద్రత లేకుండా పోయిందని, వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. ఈ దుష్ట పాలన పోవాలంటే, రాష్ట్రానికి మంచి జరగాలంటే, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని కందుల పేర్కొన్నారు. ప్రజలు విజ్ఞతతో వచ్చే ఎన్నికల్లో మార్కాపురం ఎమ్మెల్యేగా తనను,ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుదుని గెలిపించాలని ఆకాంక్షించారు.ఈ వార్డు తన సొంత వార్డ్ అని, గతంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేశానని తనకు ఆ భగవంతుడు పునర్జన్మ ప్రసాదించాడని తనకు ఒక అవకాశం ఇవ్వాలని కోరారు. రాబోయే తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఈ ప్రాంతాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసి చూపిస్తానని మార్కాపురం ప్రత్యేక జిల్లా చేయిస్తానని, సత్వరమే వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేసి ప్రతి ఎకరాకు త్రాగు సాగునీరు అందిస్తారని మాట ఇచ్చారు. వార్డు ఇన్చార్జి కొమ్మిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జున,జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ళపల్లి సత్యనారాయణ,33వ వార్డు కౌన్సిలర్ నాలి కొండయ్య యాదవ్, కనిగిరి బాల వెంకటరమణ ,పఠాన్ ఇబ్రహీం, ఆలంపల్లి శ్రీనివాస్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

జగనన్న కార్యక్రమంలో భాగంగా గిద్దలూరు నగర పంచాయతీ పరిధిలోని గణేష్ నగర్ సచివాలయంలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య, వైస్ చైర్మన్ ఆర్ డి రామకృష్ణ, కౌన్సిలర్ మానం బాలిరెడ్డి, శ్రీరాములు,వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

**అగ్ని ఇప్పుడు మీ చేతిలో :**

## సుభిక్షమైన పాలన కావాలంటే... మళ్ళీ జగనన్నే రావాలి

పలికారు. అనంతరం తర్లుపాడు సచివాలయం పరిధిలో అందించిన సంక్షేమ పథకాల లబ్దిదారుల శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుందురు నాగార్జున రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఏ ప్రభుత్వం అందించని విధంగా బడుగు బలహీన వర్గాలను ఆర్థికంగా అభివృద్ధి చెందేల సంక్షేమ పథకాలు అందిస్తున్న ప్రభుత్వం జగనన్న ప్రభుత్వం అని అన్నారు.ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఇరవై అయిదు సంక్షేమ పథకాలకు గాను ఇప్పటివరకు తర్లుపాడు సచివాలయ పరిధిలో 8277 మంది లబ్ది దారులకు 38కోట్ల66లక్షల 52వేల రూపాయలు చేకూరాయని అన్నారు. తర్లుపాడు సచివాలయ పరిధిలో 1549 మంది కుటుంబాలకు గాను ఇన్ని కోట్లు చేరాయి అంటే ఎంతమేర ప్రతి కుటుంబానికి లబ్ది చేకూరిందో ప్రతి ఒక్కరు ఆలోచించుకోవాలని అన్నారు,స్వాతంత్రం వచ్చినప్పటి నుండి 2019వరకు ఏర్పడిన ప్రభుత్వాలు బడుగు బలహీన వర్గాల ప్రజలకు సబ్సిడీ ద్వారా కొంత నిధులు చేకూర్చి పంచాయితీలో కొందరికే లబ్ది చేకూర్చే వారని 2019నుండి నేటి వరకు జగనన్న ప్రభుత్వం కులం మతం ప్రాంతం బేధం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి నేరుగా ఎటువంటి అవినీతి లేకుండా లబ్ది దారుని ఖాతలో జమ చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందని అన్నారు. ప్రతి కుటుంబంలో అవసరమైన జనన, మరణ, ఇన్కమ్, క్యాస్ట్ వంటి ధ్రువీకరణ పత్రాలు ప్రజల వద్దకే పరిపాలన లాగ నేరుగా ఇంటికి వాలంటీర్ ద్వారా అందజేస్తూ నిస్వార్ధమైన సేవ అందిస్తున్నారని అన్నారు సుభిక్షమైన పరిపాలనకోసం అందరు మళ్ళీ జగనన్న ను ముఖ్యమంత్రి చేసుకోవాలని అన్నారు. అనంతరం తర్లుపాడు బస్టాండ్ సెంటర్ లో గల దివంగత నేత వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి వైసిపీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ నరసింహులు, మండల స్పెషల్ ఆఫీసర్ పరమేశ్వర రావు,ఏపీయం పిచ్చయ్య,మండల కన్వీనర్ మురారి వెంకటేశ్వర్లు,వైసిపీ నాయకులు సూరెడ్డి సుబ్బారెడ్డి, కోప్షన్ అక్బర్ వలి, సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు దూదేకుల పెద్ద మస్తాన్,సింగిల్ విండో అధ్యక్షులు కుందురు సత్యానారాయణ రెడ్డి,వైస్ఎంపీపీ కందుల సుజాత తర్లుపాడు ఎంపీటీసి వన్నెబోయిన అంకమ్మ, మీర్జపేట ఎంపీటీసి దేవిరెడ్డి పార్వతి రమేష్ రెడ్డి,మీర్జపేట సర్పంచ్ దర్బాసుల మీరయ్య గొల్లపల్లి సర్పంచ్ ఎక్కంటి రామిరెడ్డి,సురేపల్లి సర్పంచ్ గుండెబోమ్మ నవ్య, మంగళకుంట సర్పంచ్ శారద, కలుజువ్వలపాడు సర్పంచ్ శిఖామణి,మంద కొండారెడ్డి,వైసిపీ నాయకులు దేవిరెడ్డి భాస్కర్ రెడ్డి, కొలగట్ల రామకృష్ణ రెడ్డి, వైస్ సర్పంచ్ వెన్నా పెద్ద సత్యనారాయణ రెడ్డి,జెసిఎస్ కన్వీనర్ కలువ రామాంజనేయ రెడ్డి, పల్లెపోగు ఎబినేజర్, మందటి మల్లిఖార్జున రెడ్డి,సచివాలయం సిబ్బంది కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలకు మరింత మంచి కావాలంటే జగనన్నే కావాలి

**- చైర్మన్ చిర్లంచర్ల**

అగ్ని న్యూస్, మార్కాపురం:ప్రజలకు మరింత మంచి చేకురాలంటే మరోసారి ఏపికి జగనన్నే కావాలని మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళి కృష్ణ అన్నారు. గురువారం నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమములో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రజలకు మరింత మంచి చేయడానికి మరోసారి వైఎస్ఆర్సీపీ అధికారం లోకి రావాలన్నారు. అందుకే వై ఏపీ నీడ్ జగన్ అనే కార్యక్రమము ద్వారా మరింత చేరువ కానున్నదనీ ఇది మన ప్రభుత్వము అని తెలిపారు.అనంతరం తూర్పువీధి జువ్వి చెట్టు వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించారు.పట్టణ పార్టీ అధ్యక్షుడు ఇస్మాయిల్ ఇంటింటికి తిరిగి ప్రజల అభిప్రాయ సేకరణ చేశారు.ఈ సేకరణలో ప్రజల నుండి విశేష స్పందన లభించింది.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్లు ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాస్, ఏ ఎం సి చైర్మన్ శ్రీనివాస రెడ్డి, శ్రీశైలం ట్రస్ట్ బోర్డ్ మెంబర్, 4వ వార్డు కౌన్సిలర్ కనకదుర్గ, 1వార్డ్ కౌన్సిలర్ పుష్పలత కృష్ణ రెడ్డి ,జే సి యస్ కన్వీనర్ రవి చంద్ర, కమిషనర్ గిరి కుమార్, డి ఈ సుభాని,ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## కృష్ణం శెట్టి పల్లెలో మా నమ్మకం నువ్వే జగనన్న




అగ్ని న్యూస్, గిద్దలూరు: మండలంలోని కృష్ణంశెట్టి పల్లె గ్రామంలో గురువారం మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా గిద్దలూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ యర్రం.వెంకటరామిరెడ్డి పాల్గొని వివిద సంక్షేమ పథకాలు పొందిన లబ్ధిదారుల వివరాల జాబిత ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ కడప లక్ష్మీ,సర్పంచి, ఎంపిటిసిలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## 60 మంది ఉపాధి సిబ్బందికి నోటీసులు

### - రూ. 2.30 కోట్ల రికవరీకి ఆదేశాలు




అగ్ని న్యూస్, త్రిపురాంతకం: మండలంలోని ఉపాధి హామీ పథకం పనుల్లో అవకతవకలకు పాల్పడిన 60మంది సిబ్బంది కి నోటీసులు జారీ అయ్యాయి. 2013 నుంచి 2017వరకు జరిగిన పనుల్లో తప్పుడు లెక్కలు చూపించి నిధులు దుర్వినియోగం చేసినట్లు సోషల్ ఆడిట్ లో స్పష్టం అయింది. దీంతో 60 మంది సిబ్బంది నుంచి 2.30 కోట్ల రూపాయలు రికవరీ చేయాలని అధికారులు ఆర్ఆర్ యాక్ట్ కింద గురువారం నోటీసులు జారీ చేశారు. జిల్లాలో ఆ 60 మంది ఉద్యోగులు ఎక్కడ పనిచేస్తున్నా, నోటీసులు అందుకున్న వారు, వెంటనే రికవరీ చేయాలని అధికారులు స్పష్టం చేశారు. చేయని వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని, ఆస్తులు జప్తు చేయడం జరుగుతుంది అని అధికారులు తెలిపారు.



## జగనన్న చేస్తున్న మంచిని ప్రతి ఇంటికి చేరవేద్దాం

### - ఎంపీపీ పోరెడ్డి అరుణాచెంచిరెడ్డి

అగ్ని న్యూస్, మార్కాపురం: జగనన్న ప్రజలకు చేస్తున్న మంచిని ప్రతి ఇంటికి చేరవేయాలని ఎంపీపీ పోరెడ్డి అరుణ చెంచిరెడ్డి అన్నారు.గురువారం మండలంలోని దరిమడుగు గ్రామంలో వై ఏపి నీడ్స్ జగన్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ పాల్గొని మాట్లాడుతూ ఏ పి లో సియం జగనన్న ప్రజలకు చేస్తున్న మంచిని ప్రతి ఇంటికి వివరించి,గత పాలన నేటి పాలనలో అందించిన సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేర వేద్దాం అని.. కుల, మత, ప్రాంతాలకు, అతీతంగా అవినీతి లేని పాలనను వైయస్ జగన్మోహన్‌రెడ్డి అందిస్తున్నారన్నారు. కరోనా కష్టకాలంలో అందరికీ మేలు చేశారని అందుకే మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్ కావాలి అని పేర్కొన్నారు . ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బట్టగిరి గౌతమి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న సంక్షేమ పథకాల గురించి గ్రామ వాలంటీర్లు మీ పరిధిలోఉన్న గృహాలకు వెళ్లి జగనన్న ప్రవేశపెట్టిన పథకాల గురించి వివరించాలని సూచించారు. ఇఓపిఆర్డి రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ సచివాలయం కన్వీనర్లు సంక్షేమ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ నారాయణరెడ్డి,హర్ష వైసిపి నాయకులు మాజీ జెడ్పిటిసి జవ్వాజి రంగారెడ్డి, సచివాల సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు



అగ్ని న్యూస్, మార్కాపురం: గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు మాజీ జెడ్పిటిసి జవ్వాజి రంగారెడ్డి అన్నారు. మండలంలోని దరిమడుగు గ్రామంలో ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి సహకారంతో మాజీ జెడ్పిటిసి జవ్వాజి వెంకట రంగారెడ్డి ఆధ్వర్యంలో 10 లక్షల వ్యయంతో గ్రామంలో ఐదు తాగునీటి బోరులు వేయించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ గ్రామంలో తాగునీటి సమస్యను అధిగమించేందుకు ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి చొరవతో బోరు వేయిస్తున్నట్లు తెలిపారు. దీనికి కరెంటు మోటార్ ఏర్పాటు చేసి గ్రామంలోని అన్ని వీధులకు తాగునీరు అందిస్తామన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# ర్యాగింగ్ బారిన పడి

## భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు

### - ఎస్ఐ యం. వెంకటేశ్వర్లు



అగ్ని న్యూస్,మార్కాపురం: విద్యార్థులు రాగింగ్ మహమ్మారి బారిన పడి బంగారు భవిషత్తు ను పాడు చేసుకోవద్దని మార్కాపురం రూరల్ ఎస్ఐ యం. వెంకటేశ్వర్లు నాయక్ తెలిపారు. గురువారం మండలంలోని దరిమడుగు గ్రామంలో ఉన్న జార్జ్ ఇంజనీరింగ్ కళాశాలలో యాంటీ ర్యాగింగ్ కన్వెన్షన్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ తల్లిదండ్రులు ఎంతో కస్టపడి మిమ్మల్ని చదివిస్తున్నారని,వారి సంతొషం కోసం బాగా కష్టపడి చదివి మంచి గా సెటిల్ అవ్వాలి అని అన్నారు. ఈ కార్యక్రమం లో ఆయన ఏవిధంగా ఈ ఉన్నత స్థితికి వచ్చింది విద్యార్థులకి వివరించారు.తర్వాత విద్యార్థుల ఏ ఐ సి టి ఈ ఆన్లైన్ అఫిడవిట్ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రూరల్ ఎస్సైని కళాశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు. కళాశాల కార్యదర్శి ఆదిమూలపు విశాల్ విద్యార్థులు అసాంఘీక కార్యక్రమాలకు దూరంగా ఉండాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ రాజబాబు, అకడమిక్ డీన్ డాక్టర్ మస్తానయ్య, వివిధ విభాగాల అధిపతులు,ప్లేస్మెంట్ ఆఫీసర్,అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందితో పాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# వైయస్సార్ బీమా నగదు అందజేత



అగ్ని న్యూస్, మార్కాపురం: మండలంలోని దరిమడుగు గ్రామంలో గురువారం కొంగలేటి రాజేష్ మృతి చెందాడు. విషయం తెలిసిన గ్రామ సర్పంచ్ బట్టగిరి గౌతమిగోపాల్ రెడ్డి, వైయస్సార్ బీమా మట్టి ఖర్చుల కింద పదివేల రూపాయలు మృతుని భార్య సుమతి కి అందజేశారు. ఈకార్యక్రమంలో ఇడుపూరు ఎంపీటీసీ కల్వకుంట్ల పేతురు, వెల్ఫేర్ అసిస్టెంట్ రాధాకృష్ణ వెలుగు సిబ్బంది,వి ఓ ఏ దావీదు వైసిపి నాయకులు రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లీగల్ సర్వీసెస్ చట్టంతో అన్ని వర్గాల వారికి సమన్యాయం




అగ్ని న్యూస్, గిద్దలూరు:లీగల్ సర్వీసెస్ చట్టంతో అన్ని వర్గాల వారికి సమన్యాయం జరుగుతుందని అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బి.మేరీ సారా దానమ్మ తెలిపారు.గురువారం న్యాయ సేవల దినోత్సవం సందర్భంగా గిద్దలూరు లోని కోర్ట్ భవనాల సముదాయం లో గిద్దలూరు న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో షేక్.యాసిన్ బాషా అధ్యక్షతన న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించినారు.ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జిమాట్లాడుతూ ప్రతి ఒక్కరు న్యాయ సహాయం పొంద వలననే ఉద్దేశ్యంతో 1985 లో లీగల్ సర్వీస్ చట్టం తెచ్చారని, ఈ చట్టం వలన ఉచితంగా న్యాయ సహాయం పొందవచ్చని, అలాగే లోక్ అదాలత్ లో కేసులు పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక రైల్వే స్టేషన్ వద్ద భవన కార్మికులకు ప్యానల్ న్యాయవాదులచే న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కె.రవి ప్రకాష్ బాబు, కటారు పోలయ్య, ఎం పిచ్చయ్య యాదవ్, యస్.కె.ఫాజిల్, పారా లీగల్ వాలంటీర్ అద్దంకి. మధుసూధనరావు, కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న నష్టపరిహారాన్ని త్వరగా ఇవ్వాలి

### - కలెక్టర్ దినేష్ కుమార్



అగ్ని న్యూస్, ఒంగోలు: జాతీయ రహదారుల నిర్మాణాలలో భాగంగా భూములు కోల్పోయిన రైతులకు పెండింగ్ లో ఉన్న నష్టపరిహారాన్ని త్వరగా అందించాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. కె. దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. ప్రకాశం భవనంలోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జాతీయ రహదారులు, రెవెన్యూ, విద్యుత్ నీటిపారుదల,అటవీ, సంబంధిత శాఖల అధికారులతో ఆయన గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారుల అథారిటీకి భూములు ఇచ్చి నష్టపరిహారం పొందిన రైతుల నుంచి జాతీయ రహదారుల అథారిటీ వారి పేరు మీద త్వరితగతిన మ్యుటేషన్ చేయాలని ఆర్.డి.ఓ.లను ఆదేశించారు. ఈ రహదారుల నిర్మాణాలలో భాగంగా అవసరమైన చోట కల్వర్టులు నిర్మించడానికి జాతీయ రహదారులు,నీటి పారుదల, విద్యుత్ శాఖ అధికారులు సంయుక్తంగా తనిఖీ చేయాలన్నారు అదే విధంగా విద్యుత్ స్తంభాలను మార్చాల్సిన ప్రదేశాలను కూడా విద్యుత్, జాతీయ రహదారుల అధికారులు సంయుక్తంగా తనిఖీ చేయాలని ఆయన చెప్పారు. జాతీయ రహదారుల అథారిటీ వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు, ఇరిగేషన్ ఎస్. ఈ. లక్ష్మారెడ్డి, మార్కాపురం సబ్ కలెక్టర్ సేతు మాధవన్, ఒంగోలు, కనిగిరి ఆర్.డి.ఓ.లు విశ్వేశ్వరరావు, జాన్ ఇర్విన్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లక్ష్మీ నరసింహం, పవర్ గ్రిడ్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వెల్లంపల్లిలో నరకం చూపిస్తున్న రోడ్లు



అగ్ని న్యూస్‌త్రిపురాంతకం: త్రిపురాంతకం మండలం వెల్లంపల్లి గ్రామంలో రోడ్ల పరిస్థితి దారుణంగా తయారైంది. వర్షం పడితే ఆ ఊరిలో నడవాలంటే సర్కస్ లో ఫీట్లు చేసినట్లు అన్నట్లు ఉంది. చిన్నారులు, వృద్ధులు నడిచే సమయంలో కిందపడుతున్నారు. గతంల ఎన్నిసార్లు నాయకులు, అధికారులకు చెప్పిన గ్రామంలో రోడ్లు వేసే పరిస్థితి లేకుండా పోయిందని గ్రామ ప్రజలు వాపోయారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా స్పందించి తమ గ్రామానికి రోడ్డు వేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. మంత్రి సురేష్ ప్రాతినిధ్యం వహిస్తున్న ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో ఇలాంటి గ్రామాలు చాలానే ఉన్నాయి అని జనం చెపుతున్నారు.

# లోకేష్ ను కలిసిన శాసనాల




అగ్ని న్యూస్, మార్కాపురం: విజయవాడ లోని నోవాటెల్ హొటల్ లో గురువారం టిడిపి,జనసేన పార్టీల ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా టీడీపీ యువనేత నారా లోకేష్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రకాశం జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి శాసనాల వీరబ్రహ్మం మర్యాదపూర్వకంగా లోకేష్ ను కలిసి జిల్లా పరిస్థితి గురించి వివరించారు.

# పొదిలి లో వై ఏపీ నీడ్ జగన్



అగ్ని న్యూస్,పొదిలి: మార్కాపురం శాసనసభ్యులు కేపీ నాగార్జునరెడ్డి ఆదేశాలతో పొదిలి నగర పంచాయతీ అధ్యక్షురాలు షేక్. నూర్జహాన్ బేగం ఆధ్వర్యంలో గురువారం పొదిలి పట్టణంలో మళ్ళీ జగన్ ఎందుకు కావాలనే కార్యక్రమం నిర్వహించారు. జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి వివరించారు. నాలుగవ సచివాలయం పరిధిలో పార్టీ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్ ఉద్యోగుల సంఘం డివిజన్ అధ్యక్షులుగా వేణు గోపాల్




అగ్ని న్యూస్, త్రిపురాంతకం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల యూనియన్ (రిజిస్టర్ నెంబర్ 327) మార్కాపురం డివిజన్ అధ్యక్షులు గా కెబివి వేణుగోపాల్ ను ఎన్నుకున్నారు. గురువారం స్థానిక అమ్మవారి ఆలయం వద్ద ఉన్న ఆనంద నిలయం లో యూనియన్ సర్వసభ్య సమావేశం జరిగినది. ఈ కార్యక్రమంలో మార్కాపురం డివిజన్లోని 327 యూనియన్ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం కి ముఖ్య అతిథులుగా 327 రీజనల్ ప్రెసిడెంట్ బివిఎల్ ప్రసాద్, రీజనల్ సెక్రెటరీ బెల్లంకొండ సురేష్ ,రీజనల్ కార్యవర్గ సభ్యులు, మార్కాపురం డివిజన్లోని 327 యూనియన్ కార్మికులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మార్కాపురం డివిజన్ అధ్యక్షునిగా కేబివి వేణుగోపాల్ ను, కార్యదర్శిగా కె వి రమణ రెడ్డి ని, ట్రెజరర్ గా ఈవి రామకృష్ణ లను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy

# పెద్దారవీడు లో బాబు ష్యూరిటీ..

అగ్ని న్యూస్, పెద్దారవీడు: బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం గురువారం ఎర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్‌గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు పెద్దారవీడు మండల క్లస్టర్ ఇంచార్జ్ గొట్టం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్దారవీడు గ్రామంలో  నిర్వహించారు. ఈ సందర్భంగా గొట్టం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాబోయేతెలుగుదేశం ప్రభుత్వంలో అమలు చేయబోయే మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించారు. ఆడబిడ్డనిధి కింద 18 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు..తల్లికి వందనం పథకం క్రింద ప్రతి ఇంట్లో ఎంత మంది పిల్లలు చదువుతుంటే అంతమందికి ఏడాదికి 15,000 రూపాయలను ఖాతాల్లో జమ చేస్తారని తెలిపారు. దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా,ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం..ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షిత మంచినీటి సరఫరా..అన్నదాత పథకం ద్వారా ప్రతి రైతుకు ఏడాదికి 20 వేల రూపాయల ఆర్థిక సహాయం..యువగళం నిధి కింద ప్రతి నిరుద్యోగికి నెలకు 3000 రూపాయలు..బీసీలకు రక్షణ చట్టం తెచ్చి అన్ని విధాల వారికి అండగా నిలుస్తాం అని అన్నారు. పూర్ టు రిచ్ పథకం ద్వారా పేదలను



సంపన్నులుగా మార్చే కార్యక్రమం చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దారవీడు యూనిట్ ఇన్చార్జి గొట్టం రామనారాయణరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు  గొట్టం వెంకటరెడ్డి, బూత్ కన్వీనర్సు జానపాటి కోటేశ్వరరావు, వేస పోగు జయరావు, పొందుగుల వెంకటేశ్వర రెడ్డి, టిడిపి నాయకులు సింగారెడ్డి అచ్చిరెడ్డి, జడ్డు నారాయణరెడ్డి, సంకుల పెద్దకోటయ్య, అల్లు పెద్ద వెంకటేశ్వర రెడ్డి, గొట్టం రామాంజనేయరెడ్డి, కోలగట్ల శివ శంకర రెడ్డి, వాయిరి బ్రహ్మారావు, బత్తుల ఎల్లయ్య, కొప్పుల శివాజీ రెడ్డి, పిక్కిలి వీరయ్య, రుద్రపాటి శ్రీనివాస్, కోటపాటి సుబ్బయ్య,గాజులపల్లి సుబ్బారావు, రుద్రపాటి వెంకటరమణ, గొట్టే ముక్కుల విష్ణు, వేస పోగు పోలురాజు, మూఢమంచు పెద్దిరాజు, ఎలమంటి వెంకటయ్య, వాయిరి కోటేశ్వరరావు ,పిక్కిలి రాంబాబు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.






Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)




# సంక్షేమ పథకాల కోసం మరోసారి జగన్

## - ఎంపీపీ బెజవాడ

అగ్ని న్యూస్, పెద్దారవీడు: వైసీపీ ప్రభుత్వ సంక్షేమ పథకాలే, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరోసారి గెలిపిస్తాయని ఎంపీపీ బెజవాడ పెద్ద గురవయ్య అన్నారు. పెద్దారవీడు సచివాలయంలో సర్పంచ్ చెన్నమ్మ ఆధ్వర్యంలో గురువారం మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం నిర్వహించారు ఇందులో భాగంగా సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరణ చేశారు. ఆంధ్రప్రదేశ్ కు జగన్ ఎందుకు కావాలనేకార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దారవీడు గ్రామానికి వైఎస్ఆర్ సిపి ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలుఅర్హులైన లబ్ధిదారులకు ఎంత నగదు వచ్చాయని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోమండల పార్టీ కన్వీనర్ పాలిరెడ్డి క్రిష్ణా రెడ్డి,జెడ్పీటీసీ ఏరువ చలమా రెడ్డి,ఎంపీటీసీ రాజ నారాయణమ్మ, మండల సచివాలయంకన్వీనర్ ఏరువ వెంకటేశ్వర్లు రెడ్డి,సర్పంచ్లు పొందుగుల వెంకట రెడ్డి,కంచర్ల సుబ్బయ్య,వైసీపీ నాయకులు డీలర్ వెంకటేశ్వర్లు రెడ్డి, కాసు వెంకట రెడ్డి,సచివాలయం కన్వీనర్లు,వెన్న కాశిరెడ్డి,గోగులముడి శివ రెడ్డి,పొందుగుల సుబ్బా రెడ్డి,వైసీపీ నాయకులు ఎంపీటీసీ దూదేకుల పకిరయ్య,రమణ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి,వల్లెల ఈశ్వర్ రెడ్డి,మెట్టు భాస్కర్ రెడ్డి,మాజీ సర్పంచ్ బత్తుల సాలయ్య,మండల సోషల్మీడియా కన్వీనర్ శౌంఠి నాగార్జున రెడ్డి,వాలంటీర్లు,గృహ సారదులు, పాల్గొన్నారు...



Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)